కొనసాగుతున్న చండీయాగ మహోత్సవ వేడుకలు

భక్తులను ఉద్దేశించి మాట్లాడుతున్న స్వరూపానందస్వామీజీ

నాగర్‌కర్నూల్, జూలై 21: జిల్లా కేంద్రంలోని చండీయాగ మహోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సతీమణి మర్రి జమునారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయుత చండీ, అతిరుద్ర యాగం, మహాపూర్ణాహుతి కార్యక్రమాల్లో పాల్గొని పూజలు చేశారు. అనంతరం శ్రీకృష్ణ పీఠాధిపతి కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామిజీ ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమాల్లో స్థానిక మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. జిల్లా కేంద్రంలో స్వరూపానందస్వామిజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాగాల మహాపూర్ణాహుతి కార్యక్రమంలో ఆదివారం నాగం జనార్దన్‌రెడ్డి తనయుడు నాగం శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వరూపానందస్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం నాగం శశిధర్‌రెడ్డిని స్వామీజీ సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు అర్థం రవి, తిరుపతిరెడ్డి, బాలగౌడ్, ఐతోలు కృష్ణయ్య, రాజవర్ధన్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, భీమయ్య, దామోదర్‌రెడ్డి, భీముడు, సత్యం, విష్ణుచారి, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వెతుక్కోవాల్సిందే..!

- రోడ్డా..నీటి కుంటా
- చారకొండలో అధ్వానంగా మారిన జాతీయ రహదారి

చారకొండ, జూలై 21: కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేపట్టిన రహదారి నిర్మాణంలో మండలంలోని చారకొండ నుంచి మర్రిపల్లి వరకు దాదాపు మూడు కిలో మీటర్లు అధ్వానంగా ఏర్పడింది. రోడ్డుపై అడుగు అడుగున్నా గుంతలు ఏర్పడడంతో కురుస్తున్న ముసురు వర్షానికే రోడ్డు నీటి కుంటాలా మారింది. రోడ్డు బురదమయంగా ఉండి అడుగు పెట్టాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నా పట్టించుకునే నాథులే కరవు అయ్యారు. జాతీయ రహదారి కాంట్రాక్టర్లు తాత్కాలికంగా కంకర, డస్ట్ తీసుకొచ్చి గుంతల్లో పోసి చేతులు దులుపుకుంటున్నారు. వాహనాలు రాకపోకలు రద్దీగా ఉండడంతో మళ్లీ గుంతలు ఏర్పడి రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు ఆగుంతలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరతున్నారు.

చారకొండ వద్ద బురదమయంగా ఉన్న రోడ్డు

'ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'

తిమ్మాజిపేట/ఊర్కొండ, జూలై 21 : మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న ముసురు వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేందర్‌రెడ్డి సూచించారు. ముఖ్యంగా పాత ఇండ్లు, మట్టిమిద్దెలలో ఉండేవారు జాగ్రత్తగా ఉండాలని, పైకప్పు నుంచి నీరు కారుతున్నా, పెచ్చులు ఊడుతున్నా వెంటనే ఇండ్లు ఖాళీ చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని, లేదా అధికారులు, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. వానకాలంలో విద్యుత్ ప్రమాదాలు కూడా ఎక్కువగా జరిగే అవకాశం ఉందని, ప్రజలు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు వెళ్లొద్దని కోరారు. అదేవిధంగా కురుస్తున్న ముసురు వర్షాలతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఊర్కొండపేట మండల ఎస్సై వీరబాబు అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు రోజులుగా కురుస్తున్న వానలకు పాతబడిన ఇళ్లల్లో ఉండొద్దని, కరెంట్ స్తంభాలను తాకరాదని, రైతులు మోటర్ల వద్దకు వెళ్లొదని సూచించారు.

చారకొండలో..

చారకొండ, జూలై 21: కురుస్తున్న ముసురు వర్షానికి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రాజశేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న ముసురు వర్షానికి రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూడదని, గ్రామాల్లో కూలడానికి సిద్ధంగా ఉన్న ఇండ్లు ఉంటే తమకు సమాచారం అందించాలన్నారు. వర్షంలో రైతులు బోరు మోటర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లాకూడదని సూచించారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, జూలై 21: వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో నాగరాజు ఆదివారం ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో మట్టి మిద్దెల్లో ఉన్నవారు, పొలాలకు వెళ్లే రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

కోడేరులోని సత్యసాయిమందిరంలో గురుపౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్న భక్తులు

కోడేరు, జూలై 21: మండల కేంద్రంలోని సత్యసాయిమందిరంలో గురుపౌర్ణమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య సాయిబాబా మందిరంలో ఉదయం 5 గంటలకు ఓంకారం, సుప్రభాతసేవ, ఉదయం 5:15 గంటలకు కాగడహారతి నగర కీర్తన, ఉదయం 8గంటలకు గణపతి, శివలింగం, దత్తాత్రేయ స్వామి, షిర్డీసాయిబాబా, సత్యసాయిబాబాకు క్షీరాభిషేకం, పుష్పాలంకరణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 11గంటలకు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం మధ్యాహ్నం ఒంటి గంటకు మహామంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాదవితరణ చేశారు. కార్యక్రమంలో అర్చకులు రాఘవేందశర్మ, భక్తులు పర్వత్‌రెడ్డి పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, జూలై 21 : కల్వకుర్తి పట్టణంలోని శ్రీషిరిడిసాయి ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా భక్తులు స్వామివారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని అర్చకులు సాయిబాబా మూల విరాట్‌కు ఉదయం 5గంటలకు సుప్రభాతసేవ, కాకడ హారతి, క్షీరాభిషేకం మహామంగళహారతి తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయం వద్ద భక్తులు పూజలు చేశారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, జూలై 21 : గురుపౌర్ణమి సందర్భంగా మండలంలోని అప్పాజిపల్లిలోని శ్రీలక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించారు. ఆలయం లో ఉదయం స్వామి వారికి అభిషేకాలు చేసి సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటరూరల్, జూలై 21 : పట్టణంలోని ఛత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో గురుపౌర్ణమీ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలిండియా ఆరే కటిక్ ఫెడరేషన్ కార్యదర్శి బాలాజీ, నాయకులు లక్ష్మణ్, గంగాజీ, లక్ష్మణ్‌జీ, రఘు, శివాజీ పాల్గొన్నారు.

అక్కమహాదేవికి ప్రత్యేక పూజలు

అక్కమహాదేవికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అమ్రాబాద్, జూలై 21 : నల్లమల అడవుల్లో శ్రీశైలం సమీపంలో నల్లమల కొండల మధ్య ఉన్న అక్కమహాదేవి గుహలను ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆదివారం సందర్శించి అక్కమహాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురాణాల ప్రకారం 12వ శతాబ్దంలో శివుడికి పూజలు చేసి అక్కమహాదేవిగా వెలసిందని ఈ గుహలకు అక్కమహాదేవి పేరు పెట్టారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

అచ్చంపేట రూరల్, జూలై 21 : ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన హైదరాబాద్‌లో చోటు చేసుకున్నది. కుటుంబసభ్యుల కథనం మేరకు.. మండలంలోని చేదురు బావితండాకు చెందిన వేణుశ్రీ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నది. శనివారం హాస్టల్‌లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన తోటి విద్యార్థినులు యాజమాన్యానికి సమాచారం అందించగా.. ప్రైవేట్ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం ఆమె వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నది.

డిపో మేనేజర్‌కు సన్మానం

నాగర్‌కర్నూల్, జూలై 21 : నాగర్‌కర్నూల్ ఆర్టీసీ డిపోలో ఏడాదిపాటు పనిచేసి బదిలీపై మెట్టుపల్లి డిపోకు వెళుతున్న సందర్భంగా ఆదివారం డిపోలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ దేవరాజును ఘనంగా సన్మానించారు. నాగర్‌కర్నూల్ డిపోకు నూతన మేనేజర్‌గా యాదయ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ డిపోలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ టీమ్ వర్క్‌గా పనిచేయడంతో రీజియన్‌లోని పది డిపోల్లో నాగర్‌కర్నూల్ డిపోను మూడో స్థానంలోకి తెచ్చామన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో డిపోను లాభాల్లోకి తీసుకువెళ్ళాలని కోరారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ బాలసరస్వతి, మెకానిక్ ఫోర్‌మెన్ భాస్కర్, సెక్యూరిటీ హెడ్గార్డ్ రామకృష్ణ, వీసీఎన్ రెడ్డి, బాల్‌రెడ్డి, ఏడీసీలు ఏజే ప్రకాశ్, బాబురావు, శ్రీనివాసులు, పరశురాములు, జలీల్, పీఎస్‌రావు, వీఎస్ నారాయణ, శ్రీనివాసులు, డీఎస్ఎస్ రెడ్డి, బాబుమియా, వెంకటేశ్, సాయిబాబా ఉన్నారు.

కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కబ్జా స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

బిజినేపల్లి, జూలై 21: కేఎల్ఐ కాల్వ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌వెస్లీ అన్నారు. మండలంలోని వడ్డెమాన్ గ్రామంలో ఆవులోనికుంట చెరువును కబ్జా చేసి పొలాలను, బోర్లు, కాల్వను ఆక్రమించిన స్థలాన్ని ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేనెంబర్ 31లో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కాశన్న, కృష్ణ, శివరాం, పర్వతాలు, అశోక్, వీరస్వామి, రత్నయ్య, రమేశ్, రాముడు ఉన్నారు.

జీపీ కార్మిక సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి

సమావేశంలో నినాదాలు చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

నాగర్‌కర్నూల్, జూలై 21: గ్రామ పంచాయతీ కార్మిక రంగ సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి, రాష్ట్ర బడ్జెట్‌లో పంచాయతీ రంగానికి అధిక నిధులు కేటాయించాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, మల్లేశ్ మాట్లాడుతూ గత ఆరేడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించడం కోసం గ్రాంట్ విడుదలైనా నేటికీ గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు అందకపోవడం చాలా బాధా కరమన్నారు. 23 నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో జీవో 51ని సవరించి మల్టీపర్స్ విధానాన్ని రద్దు పరిచి అందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. అదేవిధంగా కేటగిరీల వారీగా కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, అర్హత కలిగిన వారికి పంచాయతీ కార్యదర్శులుగా నియమించి కనీసం వేతనం రూ.21 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే జీపీ కార్మికుల న్యాయపూరితమైన సమస్యలను పరిష్కరిస్తామని సమ్మె సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, రామయ్య, లక్ష్మణ్, వివిధ మండలాల నాయకులు స్వామి, బాలస్వామి, సుల్తాన్, వేమయ్య, రామకృష్ణ, బాలస్వామి, చంద్రయ్య, పరశురాములు, కృష్ణయ్య, సుబ్బయ్య, సిరాజ్, మల్లేశ్, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన గిరిజనులు

అచ్చంపేటరూరల్, జూలై 21: పీవీటీజీ చెంచుతెగ ఆస్థిత్వాన్ని కాపాడటానికి 5వ షెడ్యూల్ ప్రాంతాన్ని పరిరక్షించాలని ఆదివారం గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను తెలంగాణ గిరిజన సంఘం నేతలు, ఎమ్మెల్సీ నర్సిరెడ్డితో కలిసి వినతిపత్రం అందించారు. చెంచు గిరిజనుల మౌలిక సమస్యలను పరిష్కరించి మన్ననూర్‌లో పూర్తిస్థాయి ఐటీడీఏను ఏర్పాటు చేయాలని కోరారు. నాన్ షెడ్యూల్ ఆదివాసి గ్రామాలను 5వ షెడ్యూల్‌లో కలపాలన్నారు. గవర్నర్‌ను కలిసిన బృందంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డితోపాటు తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సచిన్, ఉపాధ్యక్షుడు రవికుమార్, బీంరావు, ఉన్నారు.

నేడు సర్దార్ సర్వాయి పాపన్న

విగ్రహావిష్కరణ

నాగర్‌కర్నూల్, జూలై 21 : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించనున్నట్లు కల్లుగీత కార్మిక సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మల్లయ్యగౌడ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీలు మహేశ్‌కుమార్‌గౌడ్, కూచకుళ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేశ్‌రెడ్డి, వంశీకృష్ణ, కసిరెడ్డి తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బియ్యం, సరుకులు పంపిణీ

నిత్యావసర సరుకులు అందజేస్తున్న సభ్యులు

వెల్దండ, జూలై 21 : మండలంలోని కొట్ర గ్రామానికి చెందిన ఎల్లయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం విషయం తెలిసిన కొట్ర గ్రామసేవా సమితి అధ్యక్షుడు రవీందర్‌రావు, సంస్థ సభ్యులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం 50 కేజీల బియ్యం, 9 రకాల నిత్యావసర సరుకులు, రూ.10వేలు నగదు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున రూ.8వేలు, గ్రామంలో ప్రజలు చందారూపంలో పోగుచేసిన రూ.43వేలు నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో సంస్థ సభ్యులు నాగరాజుగౌడ్, మల్లేశ్, బాలరాజు, రవి, వీరేందర్, సహదేవ్, దస్తగిరి, జమీర్, అంజయ్య, రవికుమార్, మల్లయ్య, శివరాణి, శ్రీనుయాదవ్ ఉన్నారు.

స్కూటీ చోరీ

కల్వకుర్తి రూరల్, జూలై 21 : కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామానికి చెందిన నూర్జహాన్ స్కూటీని ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు దోచుకెళ్లిన ఘటన చోటు చేసుకున్నది. కుర్మిద్ద లో ఆశ వర్కర్‌గా పనిచేస్తున్న నూర్జాహాన్ తన కుటుంబసభ్యులకు వైద్యం కోసం వెళ్లగా ఇంట్లో ఉంచిన స్కూటీని గుర్తు తెలియని వ్యక్తులు దోచుకెళ్లారు. ఆదివారం ఉదయం ఇంట్లో ఉన్న వారు చూసేసరికి స్కూటీ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు తెలిపారు.

'ప్రజలకు సేవలందించడమే లక్ష్యం'



కంటి అద్దాలు అందజేస్తున్న రాఘవేందర్‌రెడ్డి

వెల్దండ, జూలై 21 : ప్రజల క్షేమం, అభివృద్ధి ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఏవీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఐక్యత ఫౌండేషన్, శంకర నేత్రాలయ చెన్నై వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 3వ రోజు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఐక్యత చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు రోజుల్లో మొత్తం 920 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 308మందికి ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. 59 మందికి ఆపరేషన్లు అవసరమైన వారికి ఆపరేషన్లు చేయించారు. కార్యక్రమంలో శంకర నేత్రాలయ మెంబర్ అరుణ్‌కుమార్, నాయకులు శ్రీరాములు, వెంకట్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, మల్లయ్య, రమేశ్‌నాయక్, కొండల్, అభినవ్‌రెడ్డి, యూసుఫ్, శ్రీపతి, తిరుపతి ఉన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులపై విచారణ చేపట్టాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్

బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

పెంట్లవెల్లి, జూలై 21 : మండలకేంద్రం సమీపంలోని చౌటచెరువు అలుగు సమీపంలో నిర్మిస్తున్న కల్వర్టుతోపాటు బ్రిడ్జి నిర్మాణ పనులు నాసిరకంగా జరుగుతున్నాయని ఈ పనులపై విచారణ చేపట్టాలని సీఐటీయూ జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన సీపీఎం ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో పెంట్లవెల్లి చౌటచెరువు వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారం నాసిరకంగా బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆరోపించారు. భారీ వర్షాలకు ఆ బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం ఉందని, ఈ రహదారి మీదుగా పెద్ద పెద్ద వాహనాలు తిరుగుతాయని నాణ్యతలేని పనుల వల్ల వాహనదారులకు ప్రాణనష్టం పొంచి ఉందన్నారు. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై నాసిరకంగా బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నారని ఈపనులను సంబంధితపై అధికారులు పరిశీలించి నాణ్యతతో నిర్మించేలా చూడాలని కోరారు. అదేవిధంగా సంబంధిత అధికారితో పాటు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు హన్మంతు, శ్రీనివాసులు, తిమ్మస్వామి, రాజు, పరమేశ్, లక్ష్మయ్య ఉన్నారు.

కేఎల్ఐ ద్వారా సాగునీటిని విడుదల చేయాలి

- మాజీ ఎంపీపీ పుట్టారాంరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ పుట్టారాంరెడ్డి

వెల్దండ, జూలై 21 : కేఎల్ఐ ద్వారా వ్యవసాయానికి సాగునీరు అందించాలని మాజీ ఎంపీపీ పుట్టారాంరెడ్డి అన్నారు. ఆదివా రం వెల్దండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ ఎగువన భారీ వర్షాలు కురుస్తుండడంతో కృష్ణ, తుంగభద్ర జూరాల ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయాలన్నారు. కల్వకుర్తి ఎత్తి పోతల పథకం ద్వారా జిల్లాలో రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీతో రైతుల్లో ఆందోళన మొదలైందని, ప్రతి ఒక్కరికీ రుణమాఫీ చేయాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటయ్యగౌడ్, చల్లా మధుసూదన్ రెడ్డి, కృష్ణయ్య, రవికుమార్ ఉన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు లుచేసుకోవాలి

లింగాల/అమ్రాబాద్/చారకొండ/బిజినేపల్లి, జూలై 21 : 2024-25 సంవత్సరానికి గానూ పట్టా భూమి కలిగి ఉన్న రైతులు రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని లింగాల, పదర, చారకొండ, బిజినేపల్లి మండలాలకు చెందిన వ్యవసాయాధికారులు నాగార్జున రెడ్డి, సురేశ్, చిన్నహుస్సేన్, నీతిలు ఆదివారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. 28 జూన్ 2024 వరకు కొత్తగా పట్టాదారు పుస్తకాలు వచ్చిన రైతులు రైతుబీమా కోసం ఆగస్టు 5వ తేదీలోగా ఆయా మండలాల్లోని వ్యవసాయ కార్యాలయాల్లో దరఖాస్తు చే సు కోవాలని సూచించారు. అదేవిధంగా ఇంతకుముం దు రైతు బీమా పథకం కింత అర్హులైన వారి నామినీ చనిపోయినచో కొత్తగా నామినీ పేరును మార్చుకునేందు కు ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తె లిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొవాలన్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.235 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS, BR. Mahabubnagar ... **Disputant**
And
M. Narsimha and others ... **Opponents**
To
NOTICE
3) S. Nagaraju S/o S. Srinivas, Aged: 39 years, Occ: Deputy Executive Engineer, O/o Dy. EEMV Grid Sub-Division, Kollapur - 2, Nagarkurnool Dist. R/o H.No. 7-1-290/1/A, Maruthi Street, Chapalbai Secunderabad Hyderabad Dist. ....**OPPONENT- 3**
Claim for Recovery of Rs. 4,20,177-00 (Rupees four Lakhs twenty thousand one hundred and seventy seven only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **27-07-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766-All

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ ఐటీ పార్క్ దగ్గరలో 1 ఎకరా అగ్రికల్చర్ East Face ల్యాండ్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 9642799800 / 9346902007.
NT-326291

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వెల్దండ, జూలై 21 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-2007లో పదో తరగతి చదివిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరూ అప్యాయంగా పలకరించుకొని నాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. తమకు చదువు నేర్పిన గురువులను పూలమాల, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దేవేందర్, అంబేద్కర్, సద్దాం, ఆరీఫ్, బాబా, పర్వతాలు గౌడ్, అయూబ్, రమేశ్, రవి, మల్లేశ్, బాలరాజు ఉన్నారు.

వేడుకల్లో పూర్వపు విద్యార్థులు